ఎమ్మెల్యే కడియం శ్రీహరితో బీఆర్ఎస్ నాయకులు

గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురం, ఫిబ్రవరి 19 : గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సోమవారం హనుమకొండలోని కడియం నివాసంలో కలిశారు. బండ్లగూడెం నుంచి కాశగూడెం మీదుగా మర్రి తండా వరకూ రోడ్డు మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరగా కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని శ్రీహరి తెలిపారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం తీసుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపోలు శ్రీనివాస్, వేమల్ల లింగారెడ్డి, ఆముదాల రామనర్సింహారెడ్డి, చెట్టిపెల్లి దయాకర్‌రెడ్డి, చెట్టిపెల్లి వెంకటనరసింహారెడ్డి, కంచర్ల సంజీవరెడ్డి, యార వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నారాయణగిరి జాతర అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి ● భక్తులకు సౌకర్యాలపై పరిశీలన

ధర్మసాగర్, ఫిబ్రవరి 19: మండలంలోని నారాయణగిరిలో మినీ మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర అభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం సమ్మక్క–సారలమ్మలను దర్శించుకుని పూజలు చేసి, జాతర ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామానికి చెందిన వల్లపురెడ్డి సతీశ్‌రెడ్డి తల్లిదండ్రులు భారతమ్మ, రాఘవరెడ్డి జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణం చుట్టూ ఫెన్సింగ్, హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని నారాయణగిరి మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ సదానందంకు సూచించారు. వచ్చే జాతర వరకు సమ్మక్క– సారలమ్మ గద్దెల వరకు సీసీ రోడ్డు, విద్యుత్ లైట్లు, ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామస్తులు తనకు మెజార్టీ ఓట్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ వల్లపు రెడ్డి రమాదేవి, ఎంపీడీవో అనిల్‌కుమార్, జీపీ సెక్రటరీ రఘు, ముప్పారం ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగెల రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు మధుకర్, పెసరు రమేశ్, నర్సింహారెడ్డి, నాగరాజు, కడారి రమేశ్, పుట్ట కుమార్, గంట కృష్ణ, అమరగొండ సాంబరాజు, కరుణాకర్, జాతర నిర్వాహకుడు అప్పని భాస్కర్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు అబ్బాస్

బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

సీపీఎం రాష్ట్ర నాయకుడు అబ్బాస్

పాలకుర్తి, ఫిబ్రవరి19 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి మండలంలోని గూడూరులో దివంగత సీపీఎం నేత జ్యోతి సోమయ్య సంస్మరణ సభ నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షతన జరిగిన సభలో అబ్బాస్ మాట్లాడారు. రైతులు, కార్మికులు, నిరుపేదల హక్కుల కోసం నాడు జ్యోతి సోమయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ కార్పొరేట్లు, బడా పారిశ్రామికవేత్తలు విదేశాలకు తరలించిన నల్ల ధనాన్ని తెప్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరించారని అబ్బాస్ విమర్శించారు. బీజేపీ పాలనలో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు. దీనిపై ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి సోమయ్య, చిట్యాల సోమయ్య, ఎండీ షబానా, సోమసత్యం, మదార్, జ్యోతి ఉపేందర్, ముక్కెర రాజు, పనికిర రాజు, భాస్కర్, ఎల్లయ్య, బెల్లి సంపత్, గుండెబోయిన రాజు, సోమ లక్ష్మి, తోట రాజు, నక్క యాకయ్య, వడ్ల కొండ సుధాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE
PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర (@ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, MIRZA AKBARULLA BAIG (New Name), previously called AKBARULLA BAIG (Old Name), and R/o. H.No. 2-7-837, Alipura, Subedari, Hanumakonda City & Dist., T.S., for all purposes.
NTW-00

CHANGE OF NAME

★I, AKINEPALLY RAJUKUMAR (New Name), previously called AKINAPELLY RAJAKUMAR (Old Name), and R/o. H.No. 1-51/2/A, Mariyapuram, Ookal Haveli, Geesugonda Mandal, Warangal Dist.-506330, T.S., for all purposes.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కేసీఆర్ పాలనలోనే క్రీడలకు ప్రాధాన్యం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పాలనలోనే క్రీడాకారులను గుర్తించి ప్రాధాన్యమిచ్చారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు బీఆర్ఎస్ యూత్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్స్ నిర్వహించారు. విజేతలకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి బహుమతులు అందించారు. వాలీబాల్ క్రీడల్లో 35 టీమ్‌లు పాల్గొనగా సుంచననకోట, పెంబర్తి, ఐనాపూర్, రెడ్డినాయక్ తండా జట్లు సెమీ ఫైనల్‌గా చేరుకున్నాయి. ఐనాపూర్, సుంచనకోట ఫైనల్ మ్యాచ్‌లో తలపడగా, ఐనాపూర్ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో యువతలో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాటి సీఎం కేసీఆర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించారని పల్లా గుర్తు చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మినీ స్టేడియాలను నిర్మించారని తెలిపారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో క్రీడలను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలతో పాటు కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో క్రీడాకారుల అభ్యున్నతికి తనవంతుకృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు ప్రేమలతారెడ్డి, అనిత, సురేశ్‌రెడ్డి, నాయకులు డాక్టర్ రాజమౌళి, నీల రాంమనోహర్, అన్వర్, తిప్పారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఎమ్మెల్యే పల్లాకు మొక్కను అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

ఎమ్మెల్యే పల్లాను కలిసిన మున్సిపల్ కమిషనర్

జనగామ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని వికాస్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు మొక్కను అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు ఎమ్మెల్యే పల్లా శుభాకాంక్షలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

నర్మెట: మండలంలోని అమ్మాపురంలో బీఆర్ఎస్ నాయకుడు సలేంద్రి యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందిన నేపథ్యంలో సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పిట్టల రాజు, కుంటి కమలాకర్, పుట్ట కృష్ణంరాజు, మామిడాల నాగరాజు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 19 : మండలంలోని ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరిగే ఇప్పగూడెం చింతగట్టు సమ్మక్క జాతర ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ కే మహేంద్రకుమార్, చిల్పూరు గుట్ట ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న పరిశీలించారు. వన దేవతల జా తరకు వచ్చే భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హుండీలకు తాళాలు వేశారు. ఈ కార్యక్రమంలో జాతర చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎన్ మోహన్‌బాబు, ఉత్సవ కమిటీ బాధ్యులు శిరీష్‌రెడ్డి, జాతర కమిటీ మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, సిబ్బంది రమేశ్, అశోక్, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న మహేంద్రకుమార్

ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగుర్ల

దేవరుప్పుల, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని కడవెండిలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీతో కలిసి ఆయన ఆవిష్కరించారు. నాగుర్ల మాట్లాడుతూ సబ్బండవర్గాల సంక్షేమ కోసం నాడు బహుజన సమాజాన్ని స్థాపించిన ఘనత శివాజీ మహారాజ్‌దేనన్నారు. ఆరె కులస్తులను ఓబీసీలో కలుపాలనే విషయాన్ని ఇటీవల ప్రధాని మోదీని కలిసి వివరించగా సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం కన్వీనర్ జెండా రాజేశ్, క్రమశిక్షణా సంఘం చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా అధ్యక్షుడు మాసంపల్లి లింగాజీ, ప్రధాన కార్యదర్శి మేటి సోమరాములు, మండల అధ్యక్షుడు కౌడగాని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, నాయకులు ధరగాని కోటేశ్వర్‌రావు, మైనాల భాస్కర్, చెన్నూరు నర్సింగరావు, ఇంగె నగేశ్, అన్నాల కొంరాజీ, మాసంపల్లి భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

జఫర్‌గఢ్ : ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండలంలోని సాగరంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ప్రదేశంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం బాధ్యులు మోరె శ్రీనివాస్, లోనె నాగేశ్వర్‌రావు, మోరె మహేశ్వర్‌రావు, మల్లయ్య, వజీరు రాజేశ్వర్‌రావు, దుదాటి నర్సయ్య, వజీరు శివప్రసాద్, లోనె గోపాల్, వరికెల మహేశ్వర్‌రావు, కైరిక మల్లయ్య, కైరిక కొమురయ్య, కౌడగాని బాబురావు, తుమ్మరపల్లి రాజేశ్వర్‌రావు, ఓరువాల మైసరావు, యువరాజు, రాజు, రమేశ్, నర్సింగరావు పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని నర్సింగాపురంలో ఆరె సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సాపాటి వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సాపాటి వెంకన్న, లకిడె ఉపేందర్, వీరన్న, ధరగాని వీరస్వామి, అంజయ్య, నాగరాములు, శ్రీను, వీరభద్రయ్య పాల్గొన్నారు. రామవరంలో ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు కౌడగాని నవీన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా సలహాదారుడు సిందె రామోజీ, ప్రధాన కార్యదర్శి మేటి సోమరాములు, సత్తయ్య, శ్రీను, సురేశ్, మేటి నరసింహస్వామి, రాములు పాల్గొన్నారు.

కొడకండ్ల: శివాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

దేవరుప్పుల : కడవెండిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్‌రావు

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా రమేశ్

కనకం రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 19 : స్టేషన్ ఘన్‌పూర్‌కు మున్సిఫ్ కోర్టు మంజూరైన నేపథ్యంలో బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కనకం రమేశ్, వైస్ ప్రెసిడెంట్‌గా మునిగల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పిల్లి కార్తీక్, జాయింట్ సెక్రటరీగా గుర్రపు బాబు, మహిళా జాయింట్ సెక్రటరీగా షణ్ముఖకుమారి, కోశాధికారిగా గాదె అనిల్‌కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా నీరటి కార్తీక్, లైబ్రరీ సెక్రటరీగా పిట్టల కమలాకర్‌ను ఎన్నుకున్నారు.

వద్దిరాజు రవిచంద్రకు పలువురి శుభాకాంక్షలు

పాలకుర్తి, ఫిబ్రవరి19: వద్దిరాజు రవిచంద్ర మరోసారి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గం కో–ఆర్డినేటర్ వీరమల్ల రాజు మాట్లాడారు. రవించంద్రకు ఎంపీగా మరోసారి అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, సహకరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తాడెం రవి, వీరమల్ల బాబ య్య, కుమారస్వామి, కొమురెల్లి పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 19 : కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడం శివారు జాలి తండాకు చెందిన రాజునాయక్ (23) ఉపాధి కోసం కొన్నేళ్ల క్రితం స్టేషన్ ఘన్‌పూర్ వచ్చాడు. ఏడు నెలల క్రితం ఇదే తండాకు చెందిన కొర్ర సంగీతను వివాహం చేసుకున్నాడు. రాజునాయ క్, సంగీత మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. గత డిసెంబర్ నెలలో ఇంటి నుంచి సంగీత వెళ్లిపోగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెతి కి రాజునాయక్ కుటుంబానికి అప్పగించారు. అనంత రం సంగీత గర్భిణి కాగా అబార్షన్ చేయించుకుని తల్లిగారి ఇంటి నుంచి రావడం లేదు. దీంతో మనస్తాపానికి గురైన రాజునాయక్ ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరెతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ముస్క రాజు తెలిపారు.

ఇంట్లో గొడవలు చూడలేక కూతురు..

తల్లిదండ్రుల గొడవలు చూడలేక కూతురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శివునిపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివునిపల్లికి చెందిన గుండ్ల పెళ్లి రాజు, హైమావతి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు సన్నిధి(17) స్థానిక మో డల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్నది. తల్లిదండ్రులు నిత్యం గొడవపడుతుండడంతో ఓసారి పెద్ద మనుషుల మధ్య పంచాయతీ జరిగింది. అయినా గొడవలు కొనసాగుతుండడంతో హైమవతి తన చిన్నకూతురును తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన సన్నిధి ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ముస్క రాజు తెలిపారు.

రాజునాయక్ (ఫైల్)

సన్నిధి (ఫైల్)

ఆర్టీసీ కండక్టర్ ఇంట్లో చోరీ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 19: మండలంలోని పోచన్నపేటకు చెందిన ఆర్టీసీ కండక్టర్ వీ సత్యనారాయణ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఆదివారం మేడారంలో వనదేవతలను దర్శించుకునేందుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో అదే రాత్రి ఇంటి తాళాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి బీరువాలోని రూ. 2 లక్షల నగదు చోరీ చేశారు. సోమవారం కుటుంబ సభ్యులు ఇంటికి రాగా చోరీ వెలుగు చూసిందని ఎస్సై సతీశ్‌కుమార్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఇళ్లలో చోరీకి దుండగుల విఫలయత్నం..

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్ల గణేశ్ టౌన్‌షిప్‌లో ఆదివారం రాత్రి తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దుండగులు చోరీకి యత్నించారని ఎస్సై ప్రవీణ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నెల్లుట్ల గణేశ్ టౌన్ షిప్‌లో మహేశ్వరం షడ్రం, యమునశ్రీనివాస్, జాటోత్ సునిల్ ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇళ్లకు వెళ్లారు. గమనించిన దుండగులు ఆదివారం రాత్రి ఇళ్ల తాళాలు పగుల గొట్టి చోరీకి యత్నించారు. సోమవారం ఉదయం ఇళ్ల యజమానులు వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండడం, వస్తువులు చిందర వందరగా ఉండడంతో చోరీకి యత్నించిన విషయం బయటపడిందని ఎస్సై తెలిపారు. ఈ ఘటనల్లో నగదు, నగలూ అపహరణకు గురి కాలేదన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్..

పాలకుర్తి: మండలంలో మైలారంలో అడ్డూరి మాధవరావు, గుగులోత్ లక్పతి వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్‌ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. వారం రోజుల క్రితం చీమలబాయి తండా, పలుగుబోడు తండా లోని ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్‌వైర్‌ను చోరీ చేశారని స్థానికు లు తెలిపారు. మళ్లీ ఇలాంటి ఘటనే జరగడంతో రైతులు సోమవారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

పోచన్నపేటలో కేబుల్ వైర్..

బచ్చన్నపేట: మండలంలోని పోచన్న పేట శివారులోని వ్యవసాయ బావుల వద్ద కేబుల్ వైర్‌ను ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. కేబుల్‌ను కాల్చి అందులోని కాపర్‌వైరును విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని పలువురు రైతులు తెలిపారు. కేబుల్ వైరు మీటరుకు రూ.90 నుంచి రూ.150 వరకు ఉంటుంది. నెల రోజుల్లో రెండు సార్లు దుండగులు మోటర్ల కేబుల్ వైర్లు కట్ చేసి ఎత్తుకెళ్లారు. దీంతో ఆర్థికంగా నష్టపోయామని రైతులు శ్రీనివాస్‌డ్డి, గోపాల్ రెడ్డి, బాలయ్య, స్వామి తెలిపారు. పోలీసులు విచారణ జరిపి దుండగులపై చర్యలు తీసుకోవాలన్నారు.

పత్తి సాగుపై అవగాహన కల్పిస్తున్న అబ్బయ్య

పత్తిలో రసాయనిక ఎరువులను తగ్గించాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 19: పత్తి సాగులో ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి అధిక దిగుబడులు పొందాలని నిపుణులు సూచించారు. దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కోమల్లలో పత్తి పంటలో వేస్ట్ డీకంపోజర్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి గంపల అబ్బయ్య మాట్లాడుతూ పత్తిలో వేస్ట్ డీకంపోజర్‌ను స్ప్రే చేశాక భూమిని కలియ దున్నితే పత్తి కట్టె కుళ్లిపోయి నేల సారవంతం అవుతుందన్నారు. దీంతో పర్యావరణంలో కాలుష్యాన్ని తగ్గించి జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు మంకెన అన్నపు రెడ్డి, చింతల మల్లారెడ్డి, పాతూరు రామచంద్రారెడ్డి, తిరుపతి, రవీందర్ రెడ్డి, పిండి బుచ్చయ్య, సత్తిరెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ప్రతినిధులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

దేవరుప్పుల, ఫిబ్రవరి 19: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం మండలంలోని కామారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. విద్యార్థి సేన జిల్లా ఇన్‌చార్జి ధరావత్ ప్రకాశ్‌నాయక్, కార్యదర్శి అనిల్‌చౌహాన్ నేతృత్వంలో పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

'క్రైస్తవులపై దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలి'

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 19 : మెదక్ జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలోని చర్చి అవరణలో క్రైస్తవులపై దాడి చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ, బజరంగ్‌దల్ కార్యకర్తలను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాస్టర్లు, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో క్రైస్తవులు నల్ల జెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ నిర్మల్ జ్యోతిబాబు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశంలో ఇలాంటి ఘటనలు చోటు చేసకోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎం బాల స్వామి, కేసీ జాన్ బన్నీ, దేవవరం, సీహెచ్ తిమోతి, కోర్నేలు, మోజెస్, బీఎస్పీ నాయకుడు తాళ్లపల్లి వెంకటస్వామి, శ్రీనివాస్,